06ATP27_06ATP27.qxd 21-07-2024 PM 10:24 Page 1



## చేనేత కార్మికులను ఆత్మహత్యలు ఆకలి చావుల నుంచి కాపాడండి

### - ఏపి చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటనారాయణ



ఏపి చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటనారాయణ

**ధర్మవరం, జులై 21 ప్రభాతవార్త**

చేనేత కార్మికులను ఆత్మహత్యలు ఆకలి చావుల నుంచి క ఆపాడాలని కొత్తగా ఏర్పడినటువంటి ఎన్డీయే ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం ధర్మవరంలో నిబంధనలకు విరుద్ధంగా పవర్ లూమ్స్ మగ్గాలను ప్రోత్సహించి ధర్మవరంలో చేనేత కార ఇమకులకు ఉపాధిలేకుండా చేశారన్నారు. ఇప్పటికే ఒక ధర్మవరంలోనే 40 మందికిపైగా చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. కానీ గత ప్రభుత్వంలో కేవలం 15 మందికి 5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియో చెలి ంచారు. మిగిలిన వారికి కూడా ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని ఆయన కోరారు. కానీ ఇప్పటికీ చేనేత కార్మికులు ఉపాధి కరువై ఆత్మహత్యలు వలసలు వెళ్తున్నారు. మొన్న ధర్మవరం శివానగర్‌కు చెందిన నారాయణస్వామి అనే చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ రోజు కూడా యాడికి మండలంలో చంద్ర అనే చేనేత కార్మికుడు కూడా ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగింది. ఈప్రభుత్వంలోనైనా చ ఏనేత కార్మికులకు చేతినిండా ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే చేతివృత్తులను పరిరక్షించేందుకు ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి పూర్తి పరికరాలను ఆయా వృత్తిదారులకు అందించాలంటూ, అదే విధంగా 11 రకాల చేనేత వస్త్రాల రిజర్వేషన్ చట్టాన్ని కట్టుదిట్టం అమలు చేసి చేనేత ఉత్పత్తులకు ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యాన్ని కాల్పించాలని, చేనేతలకు ప్రత్యేక బ్యాంకులను ఏర్పాటు చేసి సబ్సిడి రుణాలను అందించి చేనేత కార్మికుల జీవన ఉపాధికి తోడ్పాటునందించాలని, అర్హులైన చేనేత కార్మికులకు మూడు సెంట్లు స్థలం మంజూరు చేసి గృహం, వర్క్‌షెడ్‌ను ప్రభుత్వం ఉచితంగా నిర్మించి ఇవ్వాలని, స్కిల్ రాయితీని రూ.2వేల నుంచి 3వేల వరకు పెంచి ఇవ్వాలని, చేనేతకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందించాలని, నేతన్న నేస్తాన్ని రూ.36వేలకు పెంచి మగ్గం నేసే ప్రతి కార్మికునికి, ఉతపవృత్తుల వారికి వర్తింప చేయాలి అని ఆయన ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో తెలిపారు.

## అగళి ఉన్నత పాఠశాల ఆవరణంలో ll కెవి విద్యుత్ లైన్‌ను మార్చరా..

### - దశాబ్దాలుగా పాఠశాలలో విద్యార్థులు ఆడుకునే ఆట స్థలంలో 11కెవి విద్యుత్‌లైన్ కిందికి వాలింది - వెంటనే విద్యుత్ లైన్‌ను మార్చాలని తల్లిదండ్రులు డిమాండ్

**అగళి, జులై 21 ప్రభాతవార్త**



కిందికి వాలిన 11 కెవి విద్యుత్ లైన్

అగళి ఉన్నత పాఠశాల చాలా పురాతనమైంది. బ్రిటీష్ కాలంలో 1936 ప్రాంతంలో ఉన్నత పాఠశాల ప్రారంభమైంది. ఎందరో ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా ఈ పాఠశాలల్లో చదువకుని పరీక్షలు రాశారు. పాఠశాల ఎంత పురాతనమైందో విద్యుత్ లైన్ 11కెవి కూడా చాలా పురాతనమైంది. దాదాపు ఆరేడు ఎకరాల్లో విశాలమైన ఆటస్థలం అగళి పాఠశాలలో ఉంది. గతంలో అయితే వాలీబాల్ క్రీడాలో జిల్లాకె ప్రసిద్ధి చెందింది. ఇప్పటికీ కూడా వాలీబాల్‌తో పాటు క్రికెట్ ఆటలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. సదరు గ్రౌండ్‌లో వాలీ బాల్, జంపింగ్‌కు అవసరమైన పనిముట్లు, టాప్‌బాల్, బేస్‌బాల్ తదితర ఆటలకు ఈ ఆట స్థలంలో స్థలాన్ని అప్పటికే కేటాయించారు. విశాలమైన ఈ ప్రాంగణంలో జిల్లాస్థాయి క్రీడాపోటీలు ఎన్నోసార్లు జరిగాయి. బ్యాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్, సాఫ్ట్‌బాల్, కబడ్డీ, రన్నింగ్ రేజ్, బేస్‌బాల్ లాంటివి ఇక్కడ నిర్వహించారు. ఈ క్రీడా మైదానం మ ధ్యలో 11కెవి విద్యుత్ లైన్ లాగడంతో విద్యార్థులకు ఇ బ్బంది కరంగా మారింది. గత ఏడాది తాత్కాలికంగా ఒక విద్యుత్ పోల్‌ను మార్చారు కానీ విద్యుత్ లైన్‌ను అలాగే ఉంచారు. విద్యుత్ తీగలు కూడా చాలా కిందికి వాలి ఉ న్నాయి. 11కెవి విద్యుత్‌లైన్‌లో విద్యుత్ సరఫరా అధికంగా ఉంటుంది. ఆట స్థలంలో ఆటలాడే విద్యార్థులకు ఇది ఎంతో ప్రమాద కరం. సదరు 11కెవి విద్యుత్‌లైన్‌ను మార్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఘనంగా వ్యాస పూర్ణిమ

### - వైభవంగా గురుపౌర్ణమి

**అగళి, జులై 21 ప్రభాతవార్త**





సాయిబాబాను అలంకరించిన దృశ్యం

దత్తాత్రేయను అలంకరించిన దృశ్యం →

వ్యాస పూర్ణిమతోపాటు గురు పూర్ణిమ వేడుకలు అగళి మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. చెరువు కట్ట కింద ఉ న్న సాయిబాబా దేవాలయంలో వేకువ జామునుంచే వేడుకలు ప్రారంభమయ్యాయి. స్వామిమూల విరాట్‌ను వివిధ రకాల పూలతో అలంకరించారు. మ హిళా భక్తులు సాయి సంకీర్తనలు, భజనలు చేశారు. అనంతరం మహా మ ంగళ హారతి, ప్రసాదాన్ని వితరణ చేశారు. అదే విధంగా దత్తాత్రేయ స్వామి దేవాలయంలో వ్యాస పూర్ణిమతోపాటు దత్తాత్రేయ స్వామి పూజలను ఘనంగా నిర్వహించారు. పూజారి నాగరాజు అభిషేకాలను బాగా నిర్వహించారు. భాస్కర్, హరినామ సంకీర్తన గావించారు. దత్తాత్రేయ స్వామి మూల వవిరాట్‌ను వివిధ ర కాల పూతో అలంకరించి వేకువ జామునుంచే పూజలు నిర్వహించారు. భక్తులు కొత్త వస్త్రాలను ధరించి వేకువ జామునే దేవాలయాలకు హాజరయ్యారు. అభిషేకాలు, సంకీర్తనలు, భజనల అనంతరం మహా మంగళహారతి భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేయడంతో వ్యాస పూర్ణిమ పూర్తి అయింది.

## నేడు పెన్నహోబిళంలో బహిరంగ వేలాలు

### - సరైన పాటరాక 11న నిర్వహించిన వేలం వాయిదా పడిన వైనం

**ఉరవకొండ, జూలై 21 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయంలో తలనీలాలు సేకరించుకొను, టెంకాయల విక్రయించుకొను, కొబ్బరి చిప్పలు సేకరించుకొను హక్కులకై సోమవారం (నేడు) బహిరంగ వేలాలు జరుగనున్నాయి. ఈనెల 11న వేలాలు జరుగగా సరైన పాట రాకపోవడంతో వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే 2వ సారి వేలం నిర్వహిస్తుండగా సరైనపాట వచ్చి వేలాలు పూర్తీ అవుతాయా లేక మరోమారు వాయిదా పడతాయ అన్నది నేడు తేలనుంది. 11న జరిగిన వేలాల్లో తలనీలాల సేకరణ హక్కుకు జరిగిన వేలం పాట 12,50,000 వద్ద ఆగిపోయింది. గత ఏడాది ఈ వేలం 52,05,000 రూపాయలకు ఖరారై ఉండటం విశేషం. టెంకాయలు విక్రయించుకొనే హక్కు వేలం పాట 20,00,000 వద్ద ఆగిపోయింది. గత ఏడాది ఈ పాట 23,30,000 రూపాయలకు ఖరారై ఉండటం విశేషం. కొబ్బరి చిప్పల సేకరణ హక్కు వేలం పాట 4,30,000 వద్ద ఆగిపోయింది. గత ఏడాది ఈ పాట 6,25,000 రూపాయలకు ఖరారై ఉండటం విశేషం.

## ఉత్తమ ఉపాధ్యాయులకు వ్యాస మహర్షి పురస్కారాలు



వ్యాస మహర్షి పురస్కారాలను అందుకొంటున్న విశ్వనాథ్, శివన్నలు

**మడకశిర జులై 21 ప్రభాతవార్త;**

జాతీయ హిందూ ఉపాధ్యాయ సమితి వారిచే మడకశిరలో విధులు నిర్వహిస్తున్న కె.విశ్వనాథ్, డాక్టర్ శివన్నలు శనివారం ఉత్తమ ఉపాధ్యాయ వ్యాసమహర్షి పురస్కారాలను అందుకొనా న్నరు. జాతీయ హిందూ ఉపాధ్యాయ సమితి వారిచే రాష్ట్ర స్థాయిలో కర్నూల్‌లోని టి.జి.వెంకటేష్ కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మడకశిర మండల పరిధిలోని బుళ్లసముద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కె.విశ్వనాథ్‌సా ్వమి మరియు మడకశిర జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు భాష ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శివన్నలు ఉత్తమ ఉపాధ్యాయులుగా వ్యాస మహర్షి పురస్కారాలను అందుకొన్నారు. వీరికి పలువురు ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## గవిమఠ సంస్థానంలో ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు

### - మఠం తొలి పీఠాధిపతి ఉత్సవ మూర్తికి తులాభారం



ఉత్తరాధికారి సమక్షంలో గవిమఠం తొలి పీఠాధిపతి కరిబసవ రాజేంద్ర మహాస్వామి ఉత్సవమూర్తికు తులాభారం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 21 ప్రభాతవార్త**

ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలోని గవిమఠ సంస్థాన ం తొలి పీఠాధిపతి జగద్గురు కర్తృ కరిబసవ రాజేంద్రమహాస్వామి ఉత్సవమూర్తికు ఆదివారం రాత్రి స్థానిక గవిమఠంలో భక్తులు తూలాభారం నిర్వహించారు. స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం ఆషాడ శుద్ధ గురుపూర్ణిమ సందర్భంగా గవిమఠం ఉత్తరాధికారి జగద్గురు డా॥ కరిబసవరాజేంద్ర మహాస్వామి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో



భక్తులనుద్దేశించి మాట్లాడుతున్న ఉత్తరాధికారి జగద్గురు డా॥ కరిబసవరాజేంద్ర మహాస్వామి

భాగంగా ఉదయం గవిసిద్దేశ్వరుడు, చంద్రమౌళీశ్వరుడితోపాటు తొలిపీఠాధిపతి జీవసమాధికు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. సాయంత్రం జరిగిన తొలిపీఠాధిపతి తూలాభార కార్యక్రమంలో పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు తొలిపీఠాధిపతికి బెల్లం, చక్కెర, ఇతరత్రా ధాన్యాలు, పదార్థాలతో తులాభారం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తరాధికారి కరిబసవరాజేంద్రస్వామి గురుపూర్ణిమ విశిష్టత, మఠం తొలి పీఠాధిపతి మహిమలు, ఉరవకొండలో మూలమఠం స్థాపన విశేషాలను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం అధ్యక్షులు ఆకుకూర నాగరాజు, అమ్మ తొలిదైవం సామాజిక సాంస్కృతిక స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపకులు పాటిల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని ఎలీసాకు పూలే, అంబేద్కర్ ప్రతిభా పురస్కారం

### - జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ చేతుల మీదుగా అందుకున్న ఎలీస



జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న విద్యార్థిని ఎలీస

**ఉరవకొండ, జూలై 21 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదివి పరీక్షల్లో 533 మార్కులు సాధించిన మండల పరిధిలోని పెద్దముష్టూరు గ్రామానికి చెందిన విద్యార్థిని ఎలీస పూలే, అంబేద్కర్ ప్రతిభా పురస్కారం అందుకుంది. జిల్లా కేంద్రం అనంతపురంలో ఆదివారం పూలే, అంబేద్కర్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ట్రస్టు ఛైర్మెన్ నాగరాజు చేతుల మీదుగా అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు రాణించాలంటే విద్య ఒక్కటే మార్గమని పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు రాజేష్, అశ్వర్థమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శాకంబరిదేవిగా దర్శనమిచ్చిన దుర్గాభవాని అమ్మవారు

### - ఆషాడ పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు



శాకాంభరీదేవిగా దర్శనమిచ్చిన దుర్గాభవాని అమ్మవారు

**ఉరవకొండ, జూలై 21 ప్రభాతవార్త**

పట్టణంలోని స్థానిక వైకేపీ కార్యాలయ భవనం ప్రక్కనగల దుర్గాభవాని ఆలయంలో అమ్మవారు ఆదివారం శాకంబరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సర ఆషాడ పౌర్ణమిను పురస్కరించుకొని అమ్మవారి మూలవిరాట్‌ను వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, ఫలాలతో ప్రత్యేక అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన వందలాది మంది భక్తులు అమ్మవారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకొని మంత్రముగ్దులై పూజలు నిర్వహించి వడిబియ్యం, బోనాలు సమర్పించారు. ఆలయ కమిటీ పెద్దలు దాతలు యం.రామాంజినమ్మ, నెట్టం శివ, సునంద, నరసింహులు సహకారంతో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసింది.

## భక్తిశ్రద్ధలతో కొనసాగిన బడే సోమప్పస్వామి గిరి ప్రదక్షిణ

### - అరుణాచల మహా క్షేత్రంలో తరహాలో చేపట్టిన ఆలయ కమిటీ, భక్తులు - ఇకపై ప్రతి ఏడాది గురు పూర్ణిమ రోజు గిరి ప్రదిక్షణ కొనసాగిస్తామని వెల్లడి



ఉరవకొండ కొండపై వెలసిన బడేసోమప్పస్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

**ఉరవకొండ, జూలై 21 ప్రభాతవార్త**

స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సర ఆషాడ ఆదివారం గురు పౌర్ణమి (వ్యాస పౌర్ణమి) పర్వదినం సందర్భంగా ఉరవకొండ కొండపై వెలసిన బడే సోమప్పస్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమం భక్తివ్రద్ధలతో జరిగింది. తమిళనాడు రాష్ట్రంలోగల ప్రసిద్ధ మహా పుణ్యక్షేత్రం అరుణాచలంలోని అనుణాచలేశ్వరస్వామివారి గిరి ప్రదక్షిణ తరహాలో సోమప్పస్వామి ఆలయంవద్ద జ్యోతి ప్రజ్వళన అనంతరం స్థానిక మూగబసవన్న కట్ట వద్ద నుండి త్రివేణి



గిరిప్రదక్షిణ నిర్వహిస్తున్న భక్తులు

సంగమ జలం, కాశీ గంగాజలంచే సాయంత్రం ప్రారంభమైన గిరి ప్రదక్షిణ భక్త మార్కండేయస్వామి, రామలింగ చౌడేశ్వరి ఆలయంలోని రామలింగేశ్వరస్వామి, నీలకంఠేశ్వరస్వామి, కన్యకాపరమేశ్వరి దేవాలయంలో పరమేశ్వరస్వామి, కాశీలింగేశ్వరస్వామి, మల్లేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి, వీరభద్రలింగేశ్వరస్వామి, సుబ్రమణ్యస్వామి ఆలయంలోని శివయ్యస్వామి, నుంజుండేశ్వరస్వామి, గవి సిద్దేశ్వరస్వామి, బడే సోమనాథేశ్వరస్వామి ఆలయం వరకు కొనసాగింది. గిరి ప్రదక్షిణ అనంతరం భక్తులు బడే సోమప్పస్వామిను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇకపై ప్రతి ఏడాది గురుపూర్ణిమ రోజున ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆలయ కమిటీ, భక్తులు తెలిపారు.

## ఉరవకొండలో భక్తిశ్రద్ధలతో గురుపూర్ణిమ పర్వదిన వేడుకలు

### - భక్తులతో కిటకిటలాడుతూ కనిపించిన వివిధ ఆలయాలు
### - షిరిడిసాయి బాబా ఉత్సవ మూర్తికి నాణేలతో తులభారం
### - వందలాదిగా తరలివచ్చిన భక్తులకు అన్నప్రసాదం వితరణ

**ఉరవకొండ, జూలై 21 ప్రభాతవార్త**



షిరిడిసాయిబాబా మూలవిరాట్‌ను

గురువే దైవమని గురువు ద్వారానే మోక్షం పొందగలమని సర్వశాస్త్రాలు చెబుతున్న సత్యంగా పేర్కొంటూ స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం ఆషాడ మాసం గురుపూర్ణిమ పర్వదినాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉరవకొండ పట్టణంలోని స్థానిక షిరిడిసాయి బాబా తదితర ఆలయాలు భక్తులతో పోటెత్తి కనిపించింది.



షిరిడిసాయిబాబా మూలవిరాట్‌ను దర్శించుకొంటున్న భక్తులు

గురువులకే గురువు జగద్గురువైన సమర్థ సద్గురు సాయినాధున్ని దర్శించుకొని పూజించడానికి భక్తులు ఎగబడ్డారు. తెల్లవారుజాము మొదలు రాత్రి వరకు నిత్యపూజా కార్యక్రమాలతోపాటు స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున మేలు కొలుపు, కాకడ హారతి మొదలు పంచామృతాభి, జలాభిషేకాలు, విష్ణుసహస్రనామ పారాయణ, స్త్రీ సూక్తము, పురుషసూక్తము, సాయి అష్టోత్తర శతనామావళి పారాయణం, లఘుఆరతి, విఘ్నేశ్వరునికి, గురుదత్తాత్రేయునికి అభిషేకం అనంతరం షిరిడిసాయి బాబా ఉత్సవ విగ్రహానికి నాణెములతో తులాభారము, హోమ కార్యక్రమాలు కొనసాగాయి. మధ్యాన్నం ఆరతి అనంతరం నారాయణసేవ అన్నదాన కార్యక్రమం జరుగగా భక్తులు ఎగబడ్డారు. సాయంత్రం సంధ్యా ఆరతి, రాత్రి పవలింపు సేవ (షేజ్ ఆరతి) కార్యక్రమాలు జరిగాయి.

## పూర్ణానందస్వామి ఆలయంలో ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు

### - కొనసాగిన అభిషేకాలు, మహామంగళ హారతి కార్యక్రమాలు





పూర్ణానందస్వామివారికి అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

పూర్ణానందస్వామి మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

**ఉరవకొండ, జూలై 21 ప్రభాతవార్త**

పట్టణంలోని కణేకల్లు రోడ్డులోగల పూర్ణానందస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం ఆషాడ గురు పూర్ణిమ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఉదయం స్వామివారి విగ్రహానికి విశేష అభిషేకం, శ్రీసూక్త పూజలు, పారాయణం, మహా మంగళహారతి కార్యక్రమాలు కొనసాగగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకోగా వారికి ఆలయ కమిటీ తీర్థ ప్రసాదాలు అందించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మెన్ గవ్వల సోమశేఖర్, సభ్యులు రమేష్, నాగభూషణం, బసవరాజు, ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

## మఠం భూమికి నాకు ఎటువంటి సంబంధం లేదు

### - సెల్ఫీ వీడియో విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

**ధర్మవరం రూరల్, జులై 21 ప్రభాతవార్త**

దర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 401లో 19.84 ఎకరాల నిడిమామిడి ఆంజినేయస్వామి మఠంకు చెందిన భూమిలో నాకు సంబంధం ఉందని సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఆ భూమికి నాకు ఎలాంటి సంబంధం లేదని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సెల్ఫీ వీడియో ద్వారా తెలియజేశారు. ప్రస్తుతం ఆ భూముల్లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేదలకు గుడిసెలు వేయడం జరిగిందని, ఒకవేళ ఆ భూమి మఠానికి చెందినది అయితే, ప్రభుత్వం ఆ భూములను పేదలకు గుర్తించి వారికి ఇంటి పట్టాలు ఇప్పించాలని వారు ఎన్డీయే ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరించి పేదలకి ఇవ్వలేని పక్షంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజున పేద ప్రజలకు ఇంటి పట్టాలు అందజేస్తామని ఆయన తెలియజేశారు. గతంలో కూడా ఇలాగే నాకు సంబంధం లేని భూములను నావిగా చూపిస్తూ తప్పుడు ప్రచారం చేయడం జరిగిందని తప్పుడు ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని అలా ఆరోపణలు వచ్చిన వాటిపై అనేక సార్లు వివరణ ఇవ్వడం కూడా జరిగిందని తెలుపుతూ.. కానీ వారు నిందారోపణలు వేసినంత మాత్రాన ప్రజలు మంచి చెడులను గుర్తించాలని ఆయన కోరారు.

## భక్తి శ్రద్దలతో గురు పౌర్ణమి వేడుకలు

**తాడిమర్రి, జులై 21 ప్రభాతవార్త**



పుష్పాలంకరణలో షిర్డిసాయి

గురు పౌర్ణమి సందర్భంగా తాడిమర్రి మండలంలో గురు పౌర్ణమి వేడుకలు ప్రజలు భక్తి శ్రద్దలతో వైభవంగా జరుపుకున్నారు. ఆదివారం ఉదయాన్నే ఆలయాలకు వెళ్లిన భక్తులు షిర్డిసాయిబాబా, వ ంచామృతాభిషేకంలో పాల్గొని ఫల పుష్పాలు, టెంకాయలు, కానుకలు సమర్పించి, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లప్పగారి కేశవరెడ్డి ఆధ్వర్యంలో షిర్డిసాయిబాబా మందిరంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి వచ్చిన భక్త బృందం స్వామివారి పాటలను భక్తులకు వినిపించారు. స్వామివారి మూల విరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించి పలు రకాల పుష్పాలతో అలందంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. వేలాది మంది ప్రజలు పాల్గొనగా వారందరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలోఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని దాదాపు పది గ్రామాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. అలాగే శివాలయంలోని షిర్డిసాయిబాబా విగ్రహానికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కేశవరెడ్డి మాట్లాడుతూ.. సాయిబాబా భక్తులు ఇచ్చిన కానుకలతో స్వామివారి గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించామన్నారు.

## భూతప్ప స్వామికి ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తాదులు

**గుడిబండ, జులై 21 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కెఎన్.పల్లి గ్రామస్తులు కర్ణాటక రాష్ట్రంలోని పుర్లహళ్లి గ్రామంలో నెలకొన్న భూతప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పుర్లహళ్లి గ్రామానికి వెళ్లి స్వామివారికి పూజలు నిర్వహించి అతిథులకు విందుభోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం వైకాపా ఇన్‌చార్జ్ ఈరలక్కప్ప, మాజీ మంత్రి నర్సేగౌడ్, గుడిబండ, సర్పంచు కరుణాకర్‌గౌడ్, జడ్పిటిసి భూతరాజు, కామరాజు, జయరాజ్, నాగభూషణ్, సతీష్, శివలింగప్ప తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



గురుపౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం, జూలై 21 ప్రభాతవార్త**

అమరాపురంలో వెలసిన శ్రీషిరిడిసాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. అర్చకులు నరసింహబట్టర్, హరీష్‌బట్టర్‌లు, ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో తెల్లవారుజామున శ్రీషిరిడిసాయిబాబా విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం హోమాది కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా శ్రీసత్యనారాయణస్వామి వ్రతాన్ని ఆచరించారు. అదేవిధంగా భక్తులచేత అఖండ భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగం కార్యక్రమంతో పాటు విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**గుత్తి, జూలై 21 ప్రభాతవార్త**



గుత్తి, గుత్తిఆర్‌ఎస్‌లో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చర్చిరోడ్డులోని శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గుత్తిఆర్‌ఎస్‌లోని శ్రీగౌతమేశ్వరాలయం లో శ్రీసాయినాథునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా మహిళలు సాయివ్రతం చేపట్టి అఖండ పారాయణం గావించారు. పెద్దసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

